# “వారు ఆయనను సిలువ వేసిరి”
# (19:1-42)

అన్ని కాలాల్లోకీ సర్వోత్కృష్టమైన కథ ఏది? కొందరు సెంద్రిల్లా, స్లీపింగ్ బ్యూటీ, లేక స్నో వైట్ అనే ఫెయిరీ కథలను తలంచవచ్చు. ప్రతి కథలోను సౌందర్యమైన, సహృదయంగల యువతి ఒక అందమైన గొప్ప రాజ కుమారునిచే రక్షించబడుతుంది “మిగిలిన జీవిత కాలంలో వారిద్దరు సుఖంగా ఉంటారు.” లేక నీ మనస్సు యింకా పరిపక్వమైన ప్రేమగాథ రోమియో జూలియట్‌లకో లేక గాన్ విత్ ది ఎండ్‌కో వెళ్లవచ్చు.

ప్రేమ గాథలను గూర్చి నీవు ఆలోచించినప్పుడు, బిడ్డ పట్ల తల్లిదండ్రులకు గల ప్రేమవైపు మళ్లవచ్చు. భయంకరమైన చలి తుఫానులో తన పసికూనతో చిక్కుకున్న ఒక తల్లి కథ కొరియా దేశంలోనిది. తన చిన్నారి శిశువు ప్రాణాన్ని కాపాడాలనే ప్రయాసతో తనపైనున్న బరువైన దుస్తులను తీసి వానికి దట్టంగా చుట్టింది. మరుసటి ఉదయానికి గడ్డకట్టిపోయిన ఆమె మృతదేహం కన్పించింది. తన ప్రక్కనే ఉన్న బట్టల మూటలో, ఆమె శిశువు యొక్క ఏడ్పు క్షేమంగాను, వెచ్చగాను విన్పించింది. అతడు పెద్దవాడైన తదుపరి తల్లికిగల ప్రేమ ఆమె చేసిన త్యాగం అతనికి చెప్పబడింది. ఒక చలిగానున్న చలికాలపు దినాన, చొక్కాగాని, కోటుగాని లేకుండ తన తల్లి సమాధి వద్ద అతడు నిలబడి, “అమ్మా, నీవు నా కొరకు యింత చలిని భరించావా?” అని పదే పదే అడిగాడు.

ప్రేమకు ప్రదర్శనగా ఈలాటి గొప్ప కథలు మన హృదయాలను తాకుతాయి. ఏదియెలాగున్నా, కాలమంతటిలో సర్వోత్కృష్టమైన ప్రేమ కథ తప్పక యోహాను 19నుండి వస్తుంది. అది దేవుడు మనలను ఎంతగా ప్రేమించాడనే కథ; అది సిలువ కథ.

## ప్రేమ కథగా సిలువ

సిలువను ప్రేమ కథగా చెప్పడంలో క్రొత్తదనం ఏదీలేదు. సిలువను దేవుని ప్రేమ యొక్క కట్ట కడపటి ప్రదర్శనగా యోహాను అనేక సార్లు చెప్పాడు:

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (3:16).

> తాను ఈ లోకమునుండి తండ్రియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగినవాడై, లోకములోనున్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను (13:1).

> నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీ రొకని నొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు (15:12, 13).

సిలువకు సంబంధించి పలు వివరణలు యివ్వబడవచ్చు. యోహాను సువార్తలో సిలువ దేవుని ప్రేమ యొక్క అంతిమ ప్రదర్శనగా లేక రుజువుగా నొక్కి చెప్పబడింది.

అన్నా, కయప, పిలాతుల ఎదుట జరిగిన విచారణల తరువాత, సిలువ వేయ బడునట్లు ప్రభువైన యేసు యూదులకు అప్పగింపబడ్డాడు. క్రైస్తవ విశ్వాసానికి సిలువ పునాది రాయిగా ఉన్నా, వాస్తవమైన సంభవం మాత్రం కేవలం కొద్ది మాటల్లోనే దాఖలు చేయబడింది.

> వారు యేసును తీసికొనిపోయిరి. ఆయన తన సిలువ మోసికొని కపాల స్థలమను చోటికి వెళ్లెను. హెబ్రీ భాషలో దానికి గొల్గొతా అని పేరు. అక్కడ ఈ వైపున ఒకనిని ఆ వైపున ఒకనిని మధ్యను యేసును ఉంచి ఆయనతోకూడ ఇద్దరిని సిలువవేసిరి (19:17, 18).

వాస్తవానికి, సువార్త రచయితలైన నలుగురులో ఎవరును యేసు సిలువ మరణాన్ని గూర్చి భౌతికమైన వివరాలు యివ్వలేదు. "అక్కడ వారు ఆయనను సిలువవేసిరి" అనే చిన్న మాటల్లో గొప్ప భావం యిమిడియుంది. యేసు దేవుని కుమారుడని విశ్వసించే వాళ్ళెవరైనా (తిరిగి ఆ మాట కన్పిస్తుంది!) ఆ మాటలను గాఢంగా తాకకుండ చదువలేరు. "అక్కడ వారు ఆయనను సిలువ వేసిరి" అనే యోహాను ప్రతిపాదనలో అలాటి శక్తి ఉంది.

తరువాత, "పిలాతు – యూదుల రాజైన నజరేయుడగు యేసు అను పైవిలాసము వ్రాయించి సిలువమీద పెట్టించెను" అని యోహాను తెలిపాడు (19:19). ఆశ్చర్యాన్ని కలిగించే ఈ ప్రతిపాదన హెబ్రీ (యూదుల స్వభాష), లాటిన్ (రోమీయుల అధికార భాష), మరియు గ్రీకు (ఆ నాటి సామాన్య జనుల వ్యవహారిక భాష) భాషల్లో వ్రాయబడింది. యేసు మరణానికి ప్రధాన కారకులైన ప్రధాన యాజకులకు తీవ్రమైన అభ్యంతరం కలిగించే వ్రాత అది. "యూదులకు రాజని ఆయన చెప్పుకున్నాడు" అన్నట్టు ఆ గుర్తును ఉండాలని వారు కోరారు. పిలాతు యొక్క విలక్షణపు శక్తివలన గాని లేక వారిని బాధించాలనే తన స్వభావంవలన గాని – "నేను వ్రాసినదేమో వ్రాసితిని" అని పిలాతు బదులిచ్చాడు (19:22).

యోహాను సువార్తలో అతడు మరొకరికి ఎరిగిన దానికంటె ఎక్కువగా చెప్పాడన దానికి సిలువపై ఉంచిన పై గుర్తు నిదర్శనమైయుంది. దీనికి సంబంధించి యింతకు ముందే ఒక ఉదాహరణను చూచాం. అది యూదులను ఏలే సభలో ప్రధానయాజకుడైన కయప పలికిన మాటల్లో కన్పించింది. అతడు యిలా అన్నాడు: "–మీ కేమియు తెలియదు. మన జనమంతయు నశింపకుండునట్లు ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని మీరు ఆలోచించుకొనరు" (11:49, 50). యోహాను దానిని యిలా వివరించుకొంటూ వెళ్లాడు,

> తనంతట తానే యీలాగు చెప్పలేదు గాని ఆ సంవత్సరము ప్రధానయాజకుడై యుండెను గనుక యేసు ఆ జనముకొరకును, ఆ జనముకొరకు మాత్రమేగాక చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనైయున్నాడని ప్రవచించెను (11:51, 52).

అదేవిధంగా, తాను గ్రహించగల దానికంటె ఎంతో ఎక్కువైన మహా గొప్ప సత్యాన్ని అతడు పలికాడు. ప్రత్యేకంగా యేసు సిలువపై తల వద్దగల విలాసాన్ని గూర్చి అతడు ఆదేశించినప్పుడు ఈ గంభీరమైన సత్యాన్ని అతడు పలికాడు.

యేసును సిలువవేయ జారీ చేయబడిన ఆజ్ఞను అమలు చేసే సైనికులకు క్రూరమైనదియు, విసుగుచెందే పని అప్పగింపబడింది. వ్యక్తి సిలువకు బిగింపబడిన తరువాత, సిలువను లేపి నిలబెట్టడంతో వాస్తవానికి సైనికుల పని ముగుస్తుంది. ఆ తరువాత మిగిలిందంతా, ఆ వ్యక్తి చనిపోయేవరకు వేచి కనిపెట్టియుండడమే. కాలం గడపడానికిని కొంత ప్రత్యేకమైన సొమ్ము చేసికొనడానికిని, సిలువవేయబడిన వ్యక్తి యొక్క వస్త్రాలను పంచుకుంటారు. అది వారు ప్రభువు యొక్క వస్త్రాలను పంచుకొనడంలో ప్రదర్శించారు. వారు ఆయన వస్త్రాలను నాలుగు భాగాలుగా చేసికొని, కుట్టు లేక పైనుండి క్రిందికి ఏకంగా నేయబడిన ఆయన అంగీకొరకు చీట్లువేసికొన్నారు.

సిలువ వేయడం అనేది కేవలం మరణ దండనను అమలు చేయడం మాత్రమే కాదు; నీచపరచడానికిని, అవమానపరచడానికిని చిట్ట చివరి విధానమైయుంది. ఆ హీనమైన దృశ్యాన్ని అనేకులు తిలకించేలా దాదాపుగా ఎల్లవేళల బహిరంగమైన స్థలంలోనే జరిగిస్తారు. అలా చనిపోయే మనిషిని అవమానపరచడమే రోమీయుల ఉద్దేశం చనిపోయే వ్యక్తి ఏ కారణం కొరకైనా ఏ నేరం కొరకైనా చనిపోనీ! రోమా పౌరులకు మాత్రం, వారు ఏ నేరం చేసినా సిలువ వేసేది లేదు. సిలువ బానిసలకు, పరజనులకు మరియు తక్కువ స్థితిలో ఉన్న జనుల కొరకు ఉద్దేశింపబడింది. తరచుగా వారు వస్త్ర హీనులుగానే సిలువవేయబడతారు. వారి దేహాలు కుళ్లిపోయేలా సిలువ మీద అలాగే విడిచిపెట్టతారు. అది మరీ ఘోరమైన దృశ్యంగాను, అసహ్యకరంగాను ఉంటుంది. సైనికులు ఆయన వస్త్రాలు పంచుకున్నారని యోహాను దాఖలు చేయడంలో సిలువ మరణం యొక్క అవమానాన్ని ప్రభువు మన అందరి కొరకు ఎలా భరించాడో గుర్తు చేస్తుంది!

తరువాత యోహాను యొక్క దృష్టి, ఆ సిలువ దిగువ భాగాన నిలిచియున్న స్త్రీలమీదికి మళ్లించబడింది. వారిలో ఒకరు ప్రభువైన యేసు తల్లియైన మరియ. తల్లి హృదయంలో ఆ సిలువ దృశ్యం ఎంతటి ఘోరమైన వేదన కలిగిస్తుందో ఊహించలేం. ఏదియేలాగున్నా, అట్టి మరణావస్థలో సహితం, తన తల్లి అవసరతలను తీర్చే ఏర్పాట్లు ఆయన గావించాడు. యేసు యౌవన ప్రాయంలో ఎప్పుడో యోసేపు మరణించినట్టు విదితమైనందున, తాను వెడలిపోయిన తరువాత మరియ తన్ను తాను పరామర్శించుకోలేని పరిస్థితికి వస్తుందని ప్రభువు ఎరుగును. ఆయన సిలువపైనుండి క్రిందికి చూడగా, "తాను ప్రేమించిన శిష్యుడు" (యోహాను) కన్పించాడు. "అమ్మా, యిదిగో నీ కుమారుడు" (19:26) అని చెప్పి, ఆయన యోహానుతో, "యిదిగో నీ తల్లి" (19:27) అని పరిచయం చేశాడు. ఆయన భావమేమో

ప్రతి ఒక్కరికి గ్రహింపు అయ్యింది. ఆనాటినుండి తల్లిగా మరియ భారాన్ని యోహాను వహించాడు, మరియ యోహాను యింట జీవించనారంభించింది.

మరియ యోహానులతో ప్రభువు పలికిన మాటల్లో ఆయన శక్తి పవిత్రతలు వెల్లివిరిచాయి. బాధ పొందే వ్యక్తిని కేంద్రంగా చేస్తుంది. మనం బాధననుభవించేటప్పుడు, ఎవరిని గూర్చియైనా, దేని గూర్చియైనా ఆలోచించడం కష్టమౌతుంది. అలాటి పరిస్థితులలో, తాను సిలువపై మరణిస్తున్నప్పుడు సైతం ప్రభువు తన తల్లి యొక్క అవసరాలను ఆలోచించడం బహు విశేషమైన సంగతియై ఉంటుంది.

ఈ సంఘటనల అనంతరం, సిలువ గాథ త్వరలో అంతాన్ని చేరుకుంటుంది. తన పనిని ముగించిన సంగతి ఆయనకు పూర్ణంగా తెలుసు. అప్పుడు ఆయన, "దప్పిగొను చున్నాను" అని చెప్పాడు (19:28). అప్పుడు ఒక స్పంజీ చిరకతో నింపి, హిస్సోపు పుడకకు తగిలించి ఆయన నోటికి అందించారు. యోహాను సువార్తలో మనం తరచుగా చూస్తున్నట్టే, ప్రభువు యొక్క మానవత్వం మరోసారి నొక్కి చెప్పబడింది. ఆకలిగొని అలసియుండుట ఎట్టిదో ఆయన ఎరుగును (4:6), ఆయన ఆత్మలో కలవరపడ్డాడు (11:33). మన మానవత్వాన్ని యేసు సంపూర్ణంగా ఎరుగును. తాను మృతినొందక ముందు "దప్పిగొని యున్నాను" అని చెప్పడంవలన ఆయన దానిని రుజువు చేశాడు.

అప్పుడు యేసు సిలువపైనుండి తన తుది పలుకును "సమాప్తమైనది" అంటూ వినిపించాడు (19:30). దానితో "ఆయన తలవంచి ఆత్మను అప్పగించాడు." తన జీవితంలో ఆయన ఒక (ప్లాన్) నియమాన్ని అనుసరించాడు, కడకు ఆయన దానిని నెరవేర్చాడు. ఆయన మరణము ఆకస్మిక సంభవం కానే కాదు. మరియు ఎవడు ఆయన ప్రాణాన్ని అతని వద్దనుండి తీసికోలేదు. మన పాపక్షమాపణ నిమిత్తము దేవుని సంకల్పాన్ని అనుసరించి ఆయన తన ప్రాణాన్ని బలిగా సమర్పించుకున్నాడు.

## సిలువ నిర్ణయించుకొనడానికి పిలుపునిస్తుంది

సిలువపై క్రీస్తు మరణించిన గాథ విషయంలో మనమేమి చేయాలి? దానిగూర్చి మనం చింతించాలా? మనం ఆనందించాలా? దాని విషయమై మనం చేయవలసిందేమి?

యోహాను సువార్త అంతటిలో, ప్రభువైన యేసును గమనించినవారు, విన్నవారు, స్పందించినవారితో కూడా చేరాలని మనం ఆహ్వానింపబడుతున్నాం. అవి కేవలం వారి కథలు లేక అనుభవాలుగా ఉండాలని ఉద్దేశింపబడలేదు. అవి మన కథలుగా ఉండాలని కూడా ఉద్దేశింపబడ్డాయి. ఈ సువార్త కేవలం యేసునందలి వారి విశ్వాసాన్ని గూర్చినది మాత్రమే కాదు; అది మన విశ్వాసానికి సంబంధించింది కూడా. యేసు మరణం అయిన తక్షణమే దీనిని యోహాను మనకు జ్ఞాపకం చేశాడు: "ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చు చున్నాడు; అతని సాక్ష్యము సత్యమే. మీరు నమ్మునట్లు అతడు సత్యము చెప్పుచున్నాడని ఆయనెరుగును" (19:35). తిరిగి "విశ్వాసము" అనే ప్రశ్నను మనం చూస్తున్నాం. ఒత్తిడికి లోనైన పేతురు పిలాతుల ఉదాహరణలను యోహాను వర్ణించాడు. దానికి భిన్నంగా, యేసు మృతినొందిన వెంటనే ఆయనయందు తమ విశ్వాసాన్ని ఒప్పుకొన్న

యిద్దరు వ్యక్తుల యొక్క ఉదాహరణను కూడా యోహాను యిచ్చాడు.

అరిమతయియ యోసేపు యూదుల భయమువలన రహస్యముగా యేసుకు శిష్యుడైయున్నాడు. ప్రభువు మృతినొందినప్పుడు, తాను యేసు దేహమును తీసికొనిపోయి పాతిపెట్టడానికి ఆ యోసేపు పిలాతు వద్ద అనుమతి పొందాడు. ఇది మాత్రం "రహస్యమైన" కార్యం కాదు. ఇందువలన తాను యేసు యొక్క అనుచరుడైయున్నట్టు, గతంలో భయపడినవాడు, యిప్పుడు గుర్తింపు పొందాడు![1]

యేసు మృత దేహాన్ని సమాధి చేయడంలో జత పనివాడుగా వచ్చినవాడు, "రాత్రివేళ యేసునొద్దకు వచ్చిన" (19:39), నీకొదేమే. అతడు 3వ అధ్యాయంలో ప్రభువుతో పాటు క్రొత్త జన్మను గూర్చి సంభాషణ చేసినవాడుగా కన్పిస్తాడు. మరల అతన్ని మనం 7:50–52లో చూస్తాం. తన విశ్వాస విషయంలో యింకను అతడు, "బహిరంగానికి" రాలేదు. ఏదియెలాగున్నా, ఈసారి మాత్రం మానవ చరిత్రలో బహు అంధకారమైన గడియలలో యేసు మరణ పునరుత్థానాలకు మధ్య కాలంలో మనం అతనిని బహిరంగంలో చూస్తాం. ఇక్కడ అతడు బహు ధైర్యంతోను, తీర్మానంతోను, తెగించిన విశ్వాసంతోను కన్పిస్తాడు. యోసేపు, నీకొదేములు కలిసి యేసు దేహాన్ని సిద్ధపరచి సమాధిలో ఉంచారు.

## ముగింపు

ప్రభువైన యేసు గాథ ఎక్కడో దాగి ఉండే ఆనందాన్నివ్వడానికి చెప్పబడలేదు. దాన్ని వినేవారి హృదయాల్లో జీవితాన్ని మార్చే విశ్వాసాన్ని, అలాటి జీవితాన్ని సృష్టించడానికే అది చెప్పబడింది. ఏదో విని మరచిపోడానికి సిలువ ఉద్దేశింపబడింది కాదు. అది ప్రత్యుత్తరాన్ని కోరుతోంది. యోహాను ప్రశ్న తప్పించుకోజాలనిది; విశ్వాసంలో ముందడుగు వేసి నీ కొరకు మృతినొందినవానితో నిన్ను నీవు గుర్తింపజేసికో కోరతావా? యేసు నీ కొరకు మృతిపొందాడు. ఆ విషయంలో నీవు ఏమి చేయబోతావ్?

సూచనలు

[1]ధనవంతుడు సన్‌హెడ్రిన్ అను యూదుల సభలో సభ్యుడైయుండిన యోసేపు "ధైర్యము తెచ్చుకొని" యేసు దేహమును తనకిమ్మని పిలాతును అడిగినట్టు మార్కు 15:43 సూచిస్తుంది.